పత్రికా ప్రకటన తేది. 24.06.2021

రాష్ట్రంలో కోవిడ్ నియంత్రణకు ఇప్పటివరకు సుమారు 96 లక్షల టీకాలు ఇవ్వడం జరిగిందని, రాబోయే రెండు రోజుల్లో ఒక కోటి టీకాల (Vaccination) మార్కును అధిగమించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సోమేశ్ కుమార్ తెలిపారు . గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె .చంద్రశేఖర్ రావు గారి ఆదేశాల మేరకు super spreaders vaccination లో భాగంగా 25 లక్షల మందికి టీకాలు ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన టీకాలను సముచితంగా ఉపయోగించుకుని , హై ఎక్స్ పోజర్ (High Exposure) గ్రూపులకు అధిక ప్రాముఖ్యతనిచ్చి టీకాలు వేసున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం సికింద్రాబాద్ మోండా మార్కెట్ లో ఏర్పాటు చేసిన “Work Place” వ్యాక్సినేషన్ సెంటర్ ను పరిశీలించారు. వీధి వ్యాపారులతో (Street Vendors) సంభాషించి , టీకాలు తీసుకోవడానికి వారిని మోటివేట్ చేశారు. తమ పని ప్రదేశంలోనే టీకాలు వేయడానికి ప్రభుత్వం తీసుకున్న చొరవను వీధి వ్యాపారులు ప్రశంసించారు.

జీహెచ్ఎంసీ పరిధిలోని మొత్తం 100 కేంద్రాలు , 30 మొబైల్ యూనిట్ల ద్వారా టీకాలు వేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో మాప్ అప్ డ్రైవ్ జరుగుతోందని మరియు ప్రత్యేక టీకా డ్రైవ్ సమయంలో టీకా తీసుకోని వారందరికీ ఇప్పుడు టీకాలు వేస్తున్నారని అన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

ఈ పర్యటనలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ రిజ్వీ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్వేతా మహంతి తదితర అధికారులు పాల్గొన్నారు.

---

జారీచేసినవారు కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం